# నీడ చూసుకోవటం

ఓగేటి శివరామకృష్ణ

★

వెంకటరత్నం—తన బిడ్డణ్ని నీడ చూసుకొనకుండా చూడకూడదనీ, ముట్టకూడదనీ పెద్దపెద్దవాళ్లెంతో చెప్పారు. తల్లీతండ్రీ భారసాల వీలయినప్పుడు యిష్టమయితే చేసుకోవచ్చు. లేనట్టయితే మానవచ్చును. ముఖ్యంగా ఏ పదకొండోరోజునో నూనెలో నీడ చూసుకోవలసిందని సలహాయిచ్చారు.

వెంకటరత్నం వాటియందు నమ్మకంలేనివాడయినా—పుత్రుడు—దుష్టనక్షత్రంలో పుట్టటంవల్లా—దుష్టనక్షత్రంలో పుట్టినవాడిని చూస్తే-తనకే గండమని పెద్దలు తేల్చిచెప్పటంవల్లా. మరి నీడ చూసుకోడానికి అభ్యంతరం చెప్పలేదు-'సరే ఆలాగే కానివ్వండి' అని తన అంగీకారాన్ని తెలియపర్చాడు వెంకటరత్నం.

నవనాగరికతలో మునిగితేలుతున్న- ఈ కాలంలోగూడా-తమ కోర్కెకు అడ్డుచెప్పక కుమారుడు తన అంగీకారాన్ని తెలియపరచినందుకు-తల్లితండ్రులు యెంతో ఆనందించారు. సమయంలో సమయం-ఆ పదకొండోరోజునే బిడ్డడి భారసాలగూడా చేసేసి యేదో నామకరణంచేసి పారేసినట్టయితే తీరిపోతుందని- వాళ్ళు ఊహించారు. కానయితే యే కారణంచేత అనుకోండి-వారి ఉద్దేశాలు క్రియరూపంలో మార్పు పొందబోయే సమయానికే అంటే పదకొండోరోజు దగ్గరకు వచ్చే సమయానికే - మూలపురుషుడు-తానే మంచాన హఠాత్తుగా పడ్డాడు. తెలిసిన నలుగురు పెద్దలు-దుష్టనక్షత్రాన బిడ్డడు పుట్టాడు-తండ్రికి పెద్దగండం-వగైరా పలుకులు అనేకం పలికారు.

వెంకటరత్నం — తల్లితండ్రులకు యీ విషయం నిజమని తోచటంవల్ల-మరి త్వరితంగా శాంతి చేసుకొని, నీడ చూసుకొనటం కన్న మరి దారి కన్పించలేదు. ఏలాగోలా...ఆ జబ్బుమనిషిని పీటలమీద కూర్చొనబెట్టి-నీడ చూపించేద్దామని...తర్వాత సంగతి, తర్వాత చూసుకోందామని వారూహించారు.

కానయితే ఆ...పదకొండో దినానికి...మరి వెంకటరత్నంలో కొనఊపిరిగూడా లేకుండా పోయింది-మనిషి బాగా నీరసించిపోయాడు-పరిస్థితి గమనించిన డాక్టరు-ఎవరూ చూడకుండా పెదవిని చప్పరించాడు!

అసలు-ప్రాణాలమీద ఆశలేకుండా ఉండే యిట్టి సమయంలో-యెవరు యేమని చెప్పగలుగుతారు? ఎవరూ యే విధంగానూ చెప్పనవసరం లేకుండానే—పదకొండవరోజు—శాంతి కార్యక్రమం ఆగిపోయింది.

మరి నాలుగుమూడురోజులకు వెంటరత్నం తేరుకొన్నాడు-అంతా గండం గడచిందని సంతోషించారు.

అయితే వెంకటరత్నం తండ్రిగాని, తల్లిగాని యీ విషయం చాలాదూరం యోచించినవారవటంవల్ల పదకొండవరోజు తప్పినా యిరవదిఒకటో దినాన అయినా శాంతీ-నామకరణ మహోత్సవం ఒక్కమారుగా జరుపుకోటం మంచిదని నిశ్చయించుకొన్నారు. కనీసం-యెన్ని ఆటంకాలు వచ్చినా-నీడ అయినా చూసుకోవాలనీ-దూను

కానట్లయితే మరి కీడు అభివృద్ధిపొందుతూ ఉంటుందనీ-యేమేమో చెప్పిన పెద్దల వాక్యాలు వారికి వచ్చాయ్.

ఈ మాగుగూడా —యీ విషయం వెంకటరత్నంతో చెప్పారు-'సరే అలాగే కానివ్వండి'-అని అతడు తనవిధిని నిర్వర్తించుకొన్నాడు.

అయితే కాలం వారి కనుకూలించినప్పుడు యెవరెన్ని ప్రయత్నాలు చేస్తే మాత్రం యేం లాభం ?

భారసాల సన్నాహంలో అంతా నిమగ్నులై యున్న సమయంలో - గుమ్మడికాయలా పేలి చక్కాబొయ్యాడొక ముసలాయన-వాళ్ళదగ్గర బంధువు!

మరి పది, పన్నెండురోజుల కార్యం జరిగిపోయే దాకా యీ విషయం మాట్లాడానికిగాని... ఆలోచించడానికిగాని వీలులేకపోయింది.

పదకొండోరోజు గాని, ఇరవైఒకటోదినంగాని సాధారణంగా భారసాలగాని, నీడగాని చూసుకొనేరోజు. కాని వెంకటరత్నం విషయంలో-రెండురోజులకూ రెండుఅడ్డంకులు వచ్చాయ్. మరి మూడో ముహూర్తం నిర్ణయించటం-అంటే శాస్త్రమంచి చూసుకొని-పీటలమీద కూర్చుండటం, అయితే యేదో ముహూర్తాన పీటలమీద కూర్చుని-నీడ చూసుకొంటే సరిపోతుందని పెద్దవాళ్ళెంత చెప్పినా, వెంకటరత్నంకు మాత్రం అది సంతృప్తిపరచలేదు ఎందువల్లనంటే - బిడ్డడు-తండ్రిగండంలో పుట్టాడని అంతా అన్నారు-తాను చచ్చిబ్రతికాడు - పెట్టుకొన్న రెండు ముహూర్తాలూ ...కాళ్ళతో కొట్టుకొనిపోయినాయ్. ఏదో మంచిది చూసి యేదో నీడ చూసుకొంటే-దాని ఫలితం అనుభవించేవాడు తాను-అప్పుడు పెట్టే ముహూర్తం అంటే అతనికి యిష్టంలేకపోయింది. మరయితే తల్లి-తండ్రులు—యేదోవిధంగా ఆ విఘ్నం కాస్త— యేలాగోలాగ తీర్చివేసుకోటం చాలా మంచిదని చెబుతున్నారు.

పెట్టుడు ముహూర్తంలో — నీడ చూసుకొనటం—కేవలం అతనికి యిష్టంలేదు. ఏదో తిరిగి తన కాపద కలుగుతుందని భయం-—తన రక్తమాంసాలమూలకంగా పుట్టిన అమాయకపు బిడ్డడ్ని—ఏమని నిందించితే మాత్రం—ప్రయోజనం యేముంది ? కుఱ్ఱవాడు తనమాట వింటాడా యేమన్నానా ? వెంకటరత్నానికి ఒకవిధంగా కుఱ్ఱవాడిమీద జాలి, కోపం కలిగాయ్. భార్యమీద—అట్టి దుష్టనక్షత్రంలో బిడ్డను కన్నందుకు కోపం కల్గింది. అయితే, ఆమెమాత్రం యేం చేయకలుగుతుంది మరికొంచెందూరం వెంకటరత్నం ఆలోచించి— కోపం— మార్చుకోవలసి వచ్చింది.

'ఏమండీ...తొందరగా నీడ చూసుకోటం—ఆ అడ్డు కాస్తా తీర్చివేసుకోటం చాలామంచిది. పిల్లవాడ్ని చూడకుండా యెంతకాలమని ఉంటారు'—అని శ్రీమతిగూడా వెంకటరత్నంతో నొక్కి చెప్పింది.

వెంకటరత్నం సరే అన్నాడు. అతడు సరే అనడానికి కారణం—పెద్దవాళ్ళంతా—కీడు—తండ్రికి గండం—త్వరితంగా నీడ చూసుకోటం మంచిదని చెప్పటంవల్లనే గాని—మరి ..నిజంగా పీటలమీద కూర్చోటం అంటే అతనికి అపరిమితమైన సిగ్గుగూడాను.

వెంకటరత్నం అదృష్టమో—పిల్లవాడు పుట్టిన వేళావిశేషమో కాని, యిప్పటికీ, చాలా అడ్డంకులు వచ్చాయ్. ఏదోవిధంగా నీడచూసుకోటం పూర్తవుతే తర్వాత సంగతి తర్వాత చూసుకోవచ్చని పెద్దవాళ్లు అనుకొన్నారు,

మళ్ళా ముందుముందు యెన్ని అభ్యంతరాలు వస్తాయో అని అంతాగూడా భయపడ్డారు అంత దూరం యెందుకూ...రెండుమార్లు ఆటంకాలు వచ్చిన తర్వాత మూడోమారు ఆటంకం రాకుండా ఉంటుందా?' అని వెంకటరత్నంకు వెంకటరత్నం భావించాడు.

దేవుడు దయవల్ల—మరి *డువు ఒకరోజున్నదనేవరకూ యెటువంటి ఆటంకం రాలేదు. మరి అడ్డుండదని అంతా భావించారు...మరి వచ్చే అడ్డంకులుగూడా యేం గోచరించలేదు.

మరి భయంలేదని అంతా భావించారు. నీడ చూసుకోవలసిన దినంగూడా వచ్చింది.

ఆ దినంవరకూ వెంకటరత్నం యెంతో జాగ్రత్తగా తన కార్యభారాల్లో నడుచుకొన్నాడు. తామెంతున్నది యిరుకుకొంప అవటంవల్ల, బిడ్డడ్ని చూడగూడదనే పెద్దల ఆదేశప్రకారం, తాను చూడకుండా, ఉండ ప్రయత్నించాడు. బిడ్డడిమీద ప్రేమ ఉబుకుతున్నా. 'యీ విధంగా ఉంటాడు అని శ్రీమతి చెప్పినా, ఉత్సాహం బిడ్డడ్ని చూడాలని పుట్టుకువచ్చింది గాని, రాగల ఫలితం మనస్సులో ఊహించుకొని, చాలా జాగరూకతతో నడచుకొన్నాడు.

ఆఫీసునుండి యింటికివస్తూ, 'పరాయి వ్యక్తి విధంగా లోపలికి రావచ్చునా' అని ప్రశ్నించేవాడు; పాపం అతను!

అవతల—బిడ్డడు కన్పించకుండా ఉండటానికి తగిన సన్నాహాలు చేయటం పూర్తయిన తర్వాత—'రావచ్చు' అని రాణీగారి పిలుపు విన పడ్డ తర్వాత లోనికి వెళ్ళేవాడు.

'ఓ గంటవరకూ లోపలకు రావడానికి వీల్లేదూ, అని ఆమె అంటే, యజమాని మాటప్రకారం నడుచుకొనే బంట్రోతు విధంగా మరి కిక్కురుమనకుండా వీధులో యీదుకోగోడా అంటూనే ల్చునిపోయేవాడు.

సెలవుదినాల్లో కొద్దిభాగం, అంటే భోజనం పూర్తయిన తర్వాత కొద్దికాలం యింట్లో విశ్రాంతి తీసుకునిపోదామని పాపం అతడు తల బోయబోతూంటే: 'మరి కదలాలి. కూర్చోడానికి వీల్లేదు' అనే ఆమె మాటలు చెవిని పడటం చాలు—మరి యెదురుచెప్పకుండా, ఖండువా బుజాన వేసుకొని ఉడాయించేవాడు. ఇదంతా యెందుకూ—'రావచ్చు...అంటే రావటం వెళ్ళచ్చు—అంటే వెళ్ళటం సాగించేవాడు పాపం అతను!

నీడ చూసుకోటంతోపాటు, వీలయితే భారసాల చేసుకొని, నామకరణంగూడా చేసుకొనాలనే యోచన వారిలో యిదివరకే ఉన్నదవటం వల్ల, దగ్గరదగ్గరగా ఉన్న బంధువులందరినీ... పిలచవం జరిపారు.

అంతా బాగానే ఉంది. చుట్టాలతో యిఱుకుగాయున్న యిల్లు కిటకిటలాడిపోయింది. ఇంటినిండా తగని సామగ్రి వచ్చిఉంది. ఐతే సొంత చేసిన ప్రయత్నం అంతా వృధా అయిపోయింది. ఒక ఉద్దేశంతో యేర్పరచుకొన్నది మరో ఉద్దేశంతో ఖర్చయిపోయింది.

చివరినిముషంవరకూ, బిడ్డను చూడాలన్న ఆదుర్దా మనస్సులో పీకులాడుతున్నా, నీడ వట్టింపు మూలకంగా ఆ దరికి వెళ్ళని వెంకటరత్నం హఠాత్తుగా బిడ్డడ్ని చూశాడు;, కాదు. స్వతహాగా బిడ్డడ్ని చూడాలనే ఆదుర్దాతో పాపం అతను బిడ్డడ్ని చూడలేదు!

పీటలమీద కూర్చోబోయే ఆఖరి నిముషంలో, ఆ గదిలోకి హఠాత్తుగా పనిమీద వెళ్ళాడు. బిడ్డడు ఆ గదిలో ఉన్నాడని అతడూహించి వుండలేదు. ఎంతోకాలంనుంచి యెదురుచూస్తున్న బిడ్డడి దర్శనం అయింది. మరి యేమనుకొంటే యేం ప్రయోజనం! మరి నీడ చూడ్డం అనవసరం అయినా, ప్రత్యేకంగా చేసిన ప్రయత్నమంతా వ్యర్థమయినా, పప్పు భోజనాలు ... పెట్టడం, మాత్రం వెంకటరత్నంకు తప్పలేదు.